## క్లుప్తంగా

### పర్యావరణ పరిరక్షణే ధ్యేయం


మొక్కలు నాటుతున్న విజయకుమార్రాజు, లక్ష్మీనరేన్

గజపతినగరం: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విరివిగా మొక్కలు నాటాలని స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులకు ఇంటర్నేషనల్ లయన్స్క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వి.విజయకుమార్రాజు సూచించారు. మండల కేంద్రంలో క్లబ్ సభ్యులతో కలిసి ఆదివారం మొక్కలు నాటారు. అంతకుముందు బెల్లాన కన్వెన్షన్ హాల్లో నిర్వ హించిన సమావేశంలో రానున్న కాలంలో లయన్స్ క్లబ్ ద్వారా చేపట్టనున్న సేవా కార్యక్రమాలపై సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక లయన్స్ క్లబ్ పూర్వ రీజినల్ చైర్మన్ బెల్లాన లక్ష్మీనరేన్, పూర్వ గవర్నర్లు పి.టి.కుమార్, ఎం.ఎస్.ఎస్.శర్మ, ఎస్.ఎస్.వి.వర్మ, డాక్టర్ ఏ.గోపాలరాజు, స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు గేదెల రమాదేవి, కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు, కోశాధికారి శ్రీనివాసరావు, సభ్యులు గేదెల జగదీశ్వరరావు, బొంతలకోటి శంకరరావు, బంగార్రాజు, చిన్నంనాయుడు పాల్గొన్నారు.

### స్టడీమెటీరియల్ అందజేత


విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు

మెరకముడిదాం: మండలంలోని బిళ్లవలస ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హైదరాబాద్కు చెందిన బాలమిత్ర ఫౌండేషన్ స్టడీమెటీరియల్ సమకూర్చింది. వీటిని హెచ్ఎం బి.సత్యనారాయణ విద్యార్థులకు ఆదివారం పంపిణీ చేశారు. బాలమిత్ర ఫౌండేషన్ ప్రతినిధులకు హెచ్ఎం, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. సీఆర్ఎంటీ శంకరరావు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకులు, దుప్పట్ల పంపిణీ


కార్మికులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేస్తున్న సర్పంచ్ సంతోషికుమారి, ఈఓ అనూరాధ

శృంగవరపుకోట: స్థానిక మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు గణతంత్ర్య దినోత్సవ వేళ పాలకవర్గం తోఫా ప్రకటించింది. పంచాయతీ కార్యా లయంలో ఆదివారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం పాలకవర్గం నిర్ణయం మేరకు సర్పంచ్ సంతోషికుమారి, ఈఓ అనూరాధ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈఓ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని చెప్పారు. వార్డు సభ్యులు ఏ.సూరిబాబు, కె.భారతి, పంచాయతీ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### మండల పరిషత్ నిధులతో మౌలిక వసతులు


పూజలు చేసి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ

చీపురుపల్లి: మండల పరిషత్ నిధులతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ చెప్పారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి శెగిడివీధిలో పునర్నిర్మాణ పనులు పూర్తయ్యి, ప్రారంభానికి సిద్ధమవుతున్న రామమందిరం వద్ద తాగునీటి బోరు నిర్మాణానికి రూ.1.50లక్షల మండల పరిషత్ నిధులను మంజూరు చేశారు. ఎంపీపీ వెంకటనరసమ్మ ఆదివారం పూజలు చేసి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మీసాల వరహాలనాయుడు, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీకృష్ణ, భోగాపురపు వాయునందనశర్మ, ఇప్పిలి తిరుమల, బుంగ కనకేశ్వరరావు, బుంగ శారద, అలిగి శ్రీను, ప్రభాత్, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడం సామాజిక బాధ్యత


మొక్కలు నాటేందుకు గోతులు తీయిస్తున్న సబ్రిజిస్ట్రార్ తవిటయ్య

గజపతినగరం: మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సబ్రిజిస్ట్రార్ ఎస్. తవిటయ్య సూచించారు. గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో స్థానిక సబ్రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో ఆదివారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. పరిరక్షిద్దాం

- ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగ పరిరక్షణకు పాటు పడాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లో ఆదివారం వాడవాడలా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, పోలీస్ స్టేషన్లు, విద్యాలయాల్లో అధికా రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల పిరమిడ్ , తదితర విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి నెట్వర్క్

కోర్టుల్లో ...


కొత్తవలస: జూనియర్ సివిల్ కోర్టు వద్ద జెండా ఎగురవేస్తున్న జడ్జి విజయ్చంద్ర


గజపతినగరం: గజపతినగరం జూనియర్ సివిల్ కోర్టులో గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న జడ్జి కనకలక్ష్మి,తదితరులు

పోలీస్ స్టేషన్లలో..


గజపతినగరం: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ జి.ఏ.వి.రమణ, ఎస్ఐ లక్ష్మణరావు


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో జెండా వందనం చేస్తున్న ఎస్ఐ లోకేశ్వరరావు


బొండపల్లి: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బంది

మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో..


దత్తిరాజేరు: జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్,ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, తదితరులు


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంపీపీ విజయలక్ష్మి, తదితరులు


గజపతినగరం: జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ కల్యాణి,ఎంపీపీ జ్ఞానదీపిక, ఎంఈఓ విమలమ్మ


వేపాడ: అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ప్రతిజ్ఞచేయిస్తున్న ఎంపీడీఓ సూర్యనారాయణ


లక్కవరపుకోట: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ అప్పారావు, వందనం సమర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, అధికారులు


గంట్యాడ: వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ రమణమూర్తి, తదితరులు


చీపురుపల్లి: జెండా ఎగురవేస్తున్న డీఎల్డీఓ హేమసుందరరావు, వందనం సమర్పిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ


మెరకముడిదాం: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ భాస్కరరావు


లక్కవరపుకోట: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు, ఉద్యోగులు


గజపతినగరం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రత్నకుమార్


బొండపల్లి: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీపీ చలం నాయుడు,జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

సంఘాలు, పార్టీ కార్యాలయాల్లో ...


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జైబీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు


చీపురుపల్లి రూరల్(గరివిడి): అయ్యప్పసేవా సంఘం ఆధ్వర్యంలో గరివిడిలోని గాంధీజి సెంటర్లో వేడుకలు


శృంగవరపుకోట: జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ అరుణకుమారి


దత్తిరాజేరు: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ విజయభాస్కర్,రెవెన్యూ సిబ్బంది


వేపాడ: వేపాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళితనేతలు


గజపతినగరం: వైఎస్సార్సీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరావు, నాయకులు


గుర్ల: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు


చీపురుపల్లి: జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ రాజారావు


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడిలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ బంగార్రాజు

విద్యాలయాల్లో...


చీపురుపల్లి: జాతీయ జెండాలతో ర్యాలీ చేస్తున్న చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు


కొత్తవలస: వాగ్దేవి విద్యాసంస్థలో విద్యార్థుల పిరమిడ్ విన్యాసం


బొండపల్లి: నెలివాడ హైస్కూల్లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న విద్యార్థులు


వేపాడ: సోంపురంలో ర్యాలీ చేస్తున్న హైస్కూల్ విద్యార్థులు


వేపాడ: వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జెండా వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు, అధ్యాపకులు


లక్కవరపుకోట: జమ్మాదేవిపేట గురుకులంలో వేడుకలు


చీపురుపల్లి: చీపురుపల్లి బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి వెటర్నరీ కళాశాలలో జెండా ఎగురవేస్తున్న అసోసియేట్ డీన్ శ్రీను


చీపురుపల్లి రూరల్(గరివిడి): గరివిడి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్


మెరకముడిదాం: కేజీబీవీలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఓ గౌష్యాబేగం

## వైఎస్సార్సీపీ హయాంలోనే రోడ్ల అభివృద్ధి

అగ్రహారం బైపాస్ రోడ్డును చూపిస్తున్న శ్రీనివాసనాయుడు

చీపురుపల్లి: వైఎస్సార్సీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి పరిపాలనలోనే రహదారుల అభివృద్ధి జరిగిందని ఆపార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. పట్టణంలోని జి.అగ్రహారం నుంచి గరివిడి మండలంలోని వెదుళ్లవలస మీదుగా మెరకముడిదాం మండలంలోని చినబంటుపల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డు వద్ద ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వం మాదిరిగా తమ పార్టీ పెద్దలకు ప్రచారం చేసుకోవడం తెలియదన్నారు. ఈ రోడ్డుకు గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరై, పనులు కూడా ప్రారంభమైనట్లు చెప్పారు. స్థానిక ప్రజల కోరిక మేరకు శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో జి.అగ్రహారం నుంచి వెదుళ్లవలస మీదుగా చినబంటుపల్లి వరకు రూ.8 కోట్లతో 14 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు.ఎన్నికలు రావడంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని, మిగిలిన పనులు తాజాగా పూర్తయ్యాయని తెలిపారు. అంతేకాకుండా జి.అగ్రహారం వాసులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బైపాస్ రోడ్డు కూడా పూర్తయ్యిందన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు ఎల్.ప్రభాత్, మొండేటి శ్రీను, ప్రసాద్, గణేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా గ్రంథాలయాలు ఏర్పాటు కావాలి

సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అందజేసిన పుస్తకాలను చూపిస్తున్న విద్యార్థులు

గజపతినగరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఊరూరా వాటిని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు రమ్య,కార్యదర్శి రేవంత్ అన్నారు. కొత్తశ్రీరంగరాజపురం ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణకు ఆదివారం పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో గ్రంథాలయం ఉండాలన్న లక్ష్యంతో విజయనగరం రీడ్స్వారి సహకారంతో ఈ కార్యక్రమానికి గణతంత్ర దినోత్సవంతో శ్రీకారం చుట్టామని తెలిపారు. పిల్లలు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ యిజ్జి రోతు పైడిపునాయుడు, హెచ్ఎం వంగపండు కృష్ణ, విజయనగరం రీడ్స్ సంస్థ అధ్యక్షుడు ఈశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్పర్సన్ అలుగోలు లక్ష్మి, ఉపాధ్యాయుడు రంధి శ్రీను, గ్రామ పెద్ద సత్యంనాయుడు పాల్గొన్నారు.

## ఆర్ఓబీ పనుల పరిశీలన

దత్తిరాజేరు: మండలంలోని పెదమానాపురం వద్ద ఆర్ఓబీ(రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనులను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం పరిశీలించారు. రామభద్రాపురంలో ఓ కార్యక్రమానికి వెళుతున్న ఆయన మార్గం మధ్యలో ఆర్ఓబీ వద్ద కాసేపు ఆగారు. ఆయన వెంట నాయకులు దుర్గారావు,అప్పలనాయుడు ఉన్నారు.

## స్నానపు గదులు ప్రారంభం

శృంగవరపుకోట: స్థానిక పుణ్యగిరి రోడ్డులోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతి గృహంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన స్నానపు గదులను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుబ్బలక్ష్మితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా రఘురాజు మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థినులకు హాస్టల్లో అమలు చేస్తున్న మెనూ, వసతులు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన అదే రోడ్డులో ఉన్న బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఎంపీడీఓ ఎం.సతీష్, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, ఎంపీటీసీ రాకోటి ధారగిరి, వాకాడ సింహాచలం, వార్డు సభ్యులు అర్జున, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## షెల్టర్ హోమ్లో మహిళకు ఆశ్రయం

సీతమ్మధార: విజయనగరం జిల్లాలోని వేపాడకు చెందిన పత్తిలి సునీత (30) భర్త వేధింపులు తాళలేక విశాఖపట్నం వచ్చేసింది. ఆమెకు 6వ తరగతి చదువుతున్న 11 సంవత్సరాల కుమార్తె ఉంది. రైల్వేస్టేషన్లో ఆమెను గుర్తించిన రైల్వే పోలీసులు ఏయూటీడీ వసతిగృహ నిర్వాహకులకు అప్పగించగా.. షెల్టర్ హోమ్లో ఆశ్రయం కల్పించారు.

## వైభవంగా మరిడిమాంబ తీర్థం

వేపాడ: మండలంలోని బల్లంకిలో మూడురోజుల పాటు నిర్వహించనున్న గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం తొలిరోజు ఆదివారం వైభవంగా జరిగింది. గ్రామస్తులతో పాటు చుట్టు పక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థం సందర్భంగా ఏర్పాటు చేసిన బళ్ల వేషాల ప్రదర్శన ఆకట్టుకుంది. మహిళల కోలాటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లం పూడి ఎస్ఐ బి.దేవి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. 28న ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించను న్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బళ్ల వేషాల ప్రదర్శనను తిలకిస్తున్న భక్తులు